01ATP17F.qxd:01ATP17F.qxd 18/06/26 11:03 PM Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 18 జూన్ 2026 పేజీలు : 04


# మాజీమంత్రి గుడివాడ అమర్‌నాథ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

- మంత్రి అనితపై అసభ్యంగా మాట్లాడినందుకు కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యేలు ఎంఎస్.రాజు, బండారు శ్రావణిశ్రీల డిమాండ్





విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఎమ్మెల్యేలు , జిల్లా ఎస్పీ జగదీష్‌కు ఫిర్యాదు చేస్తున్న టిడిపి ఎమ్మెల్యేలు ఎంఎస్.రాజు, బండారు శ్రావణిశ్రీ

**అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర హోం శాఖ మంత్రి అనితపై అసభ్యంగా మాట్లాడిన వైసిపి నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని టిటిడి బోర్డు మెంబర్, మడకశిర ఎమ్మెల్యేలు ఎంఎస్.రాజు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీల డిమాండ్ చేశారు. మంత్రి అనిత డ్రస్ కోడ్‌పై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు కూడా చేయనున్నట్లు వారు తెలిపారు. స్థానిక రహదారులు, భవనాల శాఖ అతిథి గృహంలో వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. గురువారం వారు విలేకర్లతో మాట్లాడారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాట్లాడుతూ.. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సభ్యత, సంస్కారం మరిచి హోం మంత్రి అనితపై హేళన చేస్తూ సభలో మాట్లాడారని ఇది దుర్మార్గమైన చర్య అని ఆయన అభివర్ణించారు. వైసిపి నేత జగన్‌మోహన్‌రెడ్డి ఇదేనా ఆ పార్టీ నాయకులకు నేర్పించే విద్య అని ఆయన ప్రశ్నించారు. హోం మంత్రి అనిత ఎస్సీ మహిళ అని చూడకుండా దుస్తులు ధరించడంపై మాజీ మంత్రి అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, అమర్‌నాథ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా నెల్లూరు ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అక్కడ వైసిపి నాయకుడు ప్రసన్నకుమార్‌రెడ్డి అసభ్యంగా వ్యాఖ్యలు చేశారని ఆయన గుర్తు చేశారు. టిడిపి సోషల్ మీడియా నాయకురాలు భారతీ రెడ్డిపై కూడా వైసిపి నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడారన్నారు. వైసిపి నేత జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నా లేకున్నా వ్యక్తిగత దూషణలకు దిగుతున్నాడని, ఎన్నికల్లోప్రజలు బుద్ధి చెప్పినా మార్పు రాలేదన్నారు. దళిత మహిళ, హోం మంత్రి అనితకు బహిరంగంగా క్షమాపణ చెప్పక పోతే టిడిపి ఎస్సీ విభాగం అధ్యక్షులుగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ.. భారత దేశంలో మహిళలకు ఎంతో గౌరవం వుందని గుర్తు చేశారు. నిండు సభలో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ హేళనగా హోం మంత్రి అనితపై మేకప్ వేసుకుందని, మేకప్‌లపైన, వస్త్ర ధారణపైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మాజీ మంత్రి అమర్‌నాథ్ వ్యక్తిగత దూషణలకు దిగుతుంటే కింద ఉన్న నాయకులు కూడా చప్పట్లు కొట్టారని ఆమె విమర్శించారు. మహిళలు మేకప్‌లు వేసుకోరాదా, ఆడ పిల్లలు అందంగా ఉండరాదా.. అంటూ వైసిపి నేతలను ప్రశ్నించింది. హోం మంత్రి అనిత కింది స్థాయి నుంచి పై స్థాయికి కష్టపడి పైకి వచ్చిందని, అలాంటి మహిళకు గుర్తింపు ఇవ్వకపోగా అసభ్యంగా మాట్లాడారని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై చర్యలు తీసుకోవాలని, ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ ద్వారా కూడాఫిర్యాదు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఇదిలా వుండగా రాష్ట్ర హోం మంత్రి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలు గుర్తు చేస్తూ అమర్‌నాథ్‌పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు ఎంఎస్.రాజు, బండారు శ్రావణి, అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

# మాయమవుతున్న మేఘాలు

- వర్షాకాలంలో మండిపోతున్న భానుడు
- పగలు ఎండలు..రాత్రి ఉక్కపోత..
- ఎల్‌నినో ప్రభావంతో రైతుల్లో ఆందోళన
- ఎక్కువ పెట్టుబడితో పంటల సాగుపై రైతులు ఆలోచించాలి

**అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో**

పసిపిక్ మహాసముద్రం ఉపరి తల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు ఎక్కువగా ఉండటంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ప్రాంతాల్లో వర్షాలే పడవని వాతావరణ శాస్త్ర వేత్తలు చెబుతున్నారు. తద్వారా అన్ని ప్రాంతాల్లో పంటలు సాగు చేసే రైతులకు ఒక మోస్తరు అయినా వర్షాలు వస్తాయన్న నమ్మకం తగ్గిపోతోంది. జూన్ 6వ తేదిన నైరుతి రుతు పవణాలు ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. అయినప్పటికీ సీమ జిల్లాలో రుతు పవణాలు బలహీన పడటం వల్ల వర్షపాతం తక్కువగా ఉంది. తద్వారా ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసుకునే రైతుల్లో ఆందోళన నెలకొంది. రాయలసీమ జిల్లాలో సగటున ఇప్పటికే 20 మి.మీ నుంచి 28 మి.మీ వరకు వర్షం పడాల్సి ఉండగా, 16 నుంచి 18 మి.మీ వరకే వర్షం పడింది. రాయలసీమలో దాదాపు 85 మండలాల్లో తక్కువ వర్షపాతంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సూపర్ ఎల్నినో ప్రభావం భయంకరంగా ఉంటుందని, అంతర్జాతీయ వాతావరణ పరిశోధన సంస్థలు చెబుతున్న నేపథ్యంలో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల రైతాంగం తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన



తుంగభద్ర జలాశయం

నారాయణపూర్, రిజర్వాయర్ నిండితేనే తెలంగాణ మీదుగా శ్రీశైలంకు నీరు వస్తుంది. కర్ణాటకలోని ఆల్మట్టి రిజర్వాయర్‌లో 129.72 టీఎంసీలకుగాను 22.8 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. గత ఏడాది ఇదే సమయానికి 68



హంద్రీనీవా మెయిన్ కెనాల్ దృశ్యాలు



ఉందని శాస్త్ర వేత్తలు చెబుతుండటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఎల్నినో.. సూపర్ ఎల్నినోగా మారడంతో ఇప్పటికే రుతు పవనాలకు అవరోధాలు ఏర్పడి వర్షాలు సరిగా రావడం లేదని ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో భాగా వర్షాలు తగ్గే అవకాశం ఉందని శాస్త్ర వేత్తలు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో రాయలసీమ జిల్లాల్లో ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసే రైతులు ఎక్కువ పెట్టుబడితో పంటలు సాగు చేసే బదులు తక్కువ పెట్టుబడితో పంటలు సాగు చేసేందుకు పంటలు సాగు చేయాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇప్పటికే పగలు భారీగా ఎండలు, రాత్రిపూట ఉక్కపోత పరిస్థితులు నెలకొన్నాయి. మేఘాల వైపు అన్నదాతలు చూసే పరిస్తితి నెలకొంది. ఖరీఫ్ సీజన్ పరిస్థితి ఉంటే రాబోయే రోజుల్లో ఎలా వర్షాలు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఎల్నినో ప్రభావం వల్ల కొన్ని ప్రాంతాల్లో కుంభ వృష్టి, కొన్ని అవజరం ఎంతైనా ఉంది.

**జలాశయాలలోకి నీరు కూడా కష్టమే :**

రాయలసీమలో ప్రధానమైన శ్రీశైలం, తుంగభద్ర జలాశయాల పరిస్థితి కూడా దయనీయంగా ఉంది. కర్ణాటకలో తుంగభద్ర జలాశయం పై భాగంలో వచ్చే వర్షాలు ఆధారంగా తుంగభద్ర నిండుతుంది. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలో వచ్చే వర్షాల ఆధారంగా శ్రీశైలం నిండుతుంది. సూపర్ ఎల్నినో ఎఫెక్ట్ జలాశయాలపై కూడా పడుతోంది. తుంగభద్ర జలాశయంలో 105 టీఎంసీలకుగాను ఇప్పటికీ 9.9 టీఎంసీలు మాత్రమే ఉంది. శ్రీశైలంలో 215 టీఎంసీలకుగాను 41 టీఎంసీల నీరే ఉంది. తుంగభద్ర జలాశయం నిండితేనే మన వాటా కింద అనంతపురం, కర్నూలు జిల్లాలకు నీరు అందుతుంది. తుంగభద్ర జలాశయంలో నీరు ఎక్కువైతే శ్రీశైలంకు నీరు అందుతాయి. ఇదే సమయంలో కర్ణాటకలోని ఆల్మట్టి, టీఎంసీల నీరు ఉంది. నారాయణపురం రిజర్వాయర్‌లో 37 టీఎంసీలకుగాను 28 టీఎంసీల నీరు ఉంది. ఈ పరిస్థితుల్లో ఆల్మట్టి రిజర్వాయర్ నీటితో నిండాలంటే ఆగస్టు నెల వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో శ్రీశైలంకు నీరు రాక కష్టంగా మారే అవకాశం వుంది. శ్రీశైలం జలాశయం నీటిపైనే హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ఆధార పడి ఉంటుంది. గత ఏడాది దాదాపు 50 టీఎంసీల నీరు అనంతపురం జిల్లాకు హంద్రీనీవాకు వచ్చింది. తద్వారా మంచి నీటి పథకాలతోపాటు సాగునీటికి ఎంతో ఉపయోగపడింది. ఇటు శ్రీశైలం, అటు తుంగభద్ర రిజర్వాయర్‌లో నీటి నిల్వలు తగ్గిపోయే అవకాశం ఉండటంతో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో పరిస్థితులు కష్టమయ్యే అవకాశం ఉందని, సాగునీటిపై ఎక్కువ ఆధార పడకుండా రైతులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యాన్ని విడనాడాలి

## ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో పర్యవేక్షణలో కమిషనర్

**అనంతపురం జూన్ 17 ప్రభాతవార్త**

పారిశుధ్య నిర్వహణలో అధికారులు, కార్మికులు విధుల్లో నిర్లక్ష్యాన్ని విడనాడి సంపూర్ణ పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు ఆదేశించారు...ఆపరేషన్ క్లీన్ స్వీప్ లోభాగంగా బుధవారం శ్రీనివాస్ నగర్‌లో జివిపి పాయింట్ల వద్ద పరిశుద్ధ పనులను ఆయన పరిశీలించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా శ్రీనివాస్ నగర్ 4వ సర్కిల్ పరిధిలోని గార్బేజ్ వనరబుల్ పాయింట్స్ (జివిపి) వద్ద ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. మున్సిపల్ ఇంచార్జ్ ఆరోగ్య అధికారిని సునీత, 4వ సర్కిల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రీలు పారిశుధ్య కార్మికుల పర్యవేక్షణలో ఈ క్లీనప్ డ్రైవ్ చేపట్టారు. జీవీపీ పాయింట్ల వద్ద పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించి, ఆ ప్రాంతాలను సంపూర్ణంగా పరిశుభ్రం చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఒకటవ సర్కిల్ పారిశుధ్య పనులను అవివేక్షించి, శానిటరీ ఇన్స్పెక్టర్ తో రెండవ రోడ్డు, మీసేవ సెంటర్ ముందర చెత్తా చెదారంతో ఉండేదాన్ని చూసి సంబంధించిన మేస్త్రి శ్రీనివాస్ మూర్తి పై మండిపడ్డారు. అక్కడినుండి మూడవ రోడ్డు, రంగస్వామి నగర్, శాంతి నగర్ మరియు సోమనాథ్ నగర్‌వలుప్రాంతాలలో శానిటేషన్‌పై ముమ్మరంగాతిరిగి సంబంధించిన శానిటేషన్ సెక్రటరీలకు, మేస్త్రీలకు కమిషనర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ జస్వంత రావు మాట్లాడుతూ, "అనంతపురాన్ని చెత్త రహిత, పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం. దయచేసి ఎవరూ రోడ్లపై, కాలువల్లో చెత్త వేయవద్దు. నగరపాలక సంస్థ ఇంటింటి చెత్త సేకరణ వాహనం మీ ఇంటికి వచ్చినప్పుడు మాత్రమే తడి, పొడి చెత్తను వేరుచేసి అందించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



క్లీన్ స్వీప్ లో భాగంగా పారిశుద్ధ్య పర్యవేక్షణ అధికారులకు సూచనలు ఇస్తున్న కమిషనర్

# కేజీబీవీల్లో గందరగోళం...!

- మౌఖికంగా బదిలీలు నిర్వహించిన అధికారులు
- రాతపూర్వకంగా బదిలీలు నిర్వహించాలని కోర్టును ఆశ్రయించిన కేజీబీవీ ఉద్యోగులు
- కోర్టుకు వెళ్లిన ఉద్యోగులను యధాస్థానంలో కొనసాగించాలని కోర్టు ఆదేశం
- ఉన్నతాధికారుల ఏకపక్ష నిర్ణయమే కారణం

**అనంతపురం న్యూటౌన్, జూన్ 17 ప్రభాతవార్త**

ప్రస్తుతం నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైంది. మరొకవైపు అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో ప్రశాంతమైన వాతావరణం, సందడిగా ఉండాల్సిన కేజీబీవీల్లో గందరగోళం నెలకొంది. రాతపూర్వకంగా కాకుండా మౌఖికంగా బదిలీలు నిర్వహించడమే ఇందుకు ప్రధాన కారణం. రాతపూర్వకంగా బదిలీలు నిర్వహించాలని పలువురు ఉద్యోగులు కోర్టును ఆశ్రయించారు. తాజాగా కోర్టు కూడా ఆ ఉద్యోగులను బదిలీ చేయకుండా యధాస్థానంలోనే కొనసాగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 62 కేజీబీవీలు ఉన్నాయి. ఇందులో ప్రిన్సిపాల్స్, సిఆర్టి లు, పీజీటీలు వందలాది మంది పనిచేస్తున్నారు. ఈ ఉద్యోగులకు రాతపూర్వకంగా కాకుండా మౌఖికంగా బదిలీలు నిర్వహించాలని సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాల ప్రకారంగా జిల్లా అధికారులు గతనెల 4న అనంతపురం జిల్లా కేంద్రంలోని సైన్ సెంటర్ లో బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ బదిలీలను మౌఖికంగా కాదకుండా రాతపూర్వకంగా నిర్వహిం చాలని ఉద్యోగులు అదే రోజు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అంతకుముందే ఉద్యోగులు ఇదే విషయంపై కోర్టును కూడా ఆశ్రయించారు. అయినా కూడా బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించారు. 230 మంది ఉద్యోగులలో 132 మంది ఉద్యోగులు బదిలీ అయ్యారు. అయితే బదిలీ అయిన ఉద్యోగులు కొత్త స్థానాల్లో జాయిన్ కావడానికి కూడా ఇలాంటి రాతపూర్వకంగా ఉత్తర్వులు ఇవ్వలేదు. వీరిని కొత్త స్థానాల్లో జాయిన్ చేసుకోవాలని జిల్లా అధికారులు కూడా మౌఖికంగా ఆయా ప్రిన్సిపాల్స్ ఆదేశాలు జారీ చేశారు. మరొకవైపు అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న 32 మంది ఉద్యోగులు, శ్రీ సత్య సాయి జిల్లాలో పనిచేస్తున్న 13 మంది ఉద్యోగులు వేరువేరుగా కోర్టును ఆశ్రయించడం జరిగింది. అయితే కోర్టుకు వెళ్లిన ఉద్యోగులను బదిలీ చేయకుండా, యధాస్థానంలోనే కొనసాగించాలని ఈనెల 8న కోర్టు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో బదిలీ పొందిన 132 మంది ఉద్యోగులలో 77 మంది ఉద్యోగులు కొత్త స్థానాల్లో జాయిన్ కావడానికి అడ్డు ఏర్పడింది. మిగిలిన 55 మందిలో కూడా కేవలం సగం మంది మాత్రమే జాయిన్ అయ్యారు. మిగిలిన ఉద్యోగులు ఇంతవరకు జాయిన్ కాలేదు. ఇలా కేజీబీవీల్లో గందరగోళం నెలకొంది. ఈనెల 12వ తేదీ నుండి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో కేజీబీవీల్లో విజయపథం ప్రత్యేక కార్యక్రమం కూడా మొదటి రోజు నుంచి అమలు చేయాలి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో ఆ ప్రత్యేక కార్యక్రమం, తరగతులు ఏవిధంగా సజావుగా కొనసాగుతాయో అధికారులకే తెలియాలి. కోర్టుకెళ్లిన ఉద్యోగులను బుధవారము ఆర్జెడి అని మాట్లాడుతారని రెండు జిల్లాల కార్యాలయాలకు పిలిపించారు. కానీ సత్యసాయి జిల్లాలో ఉద్యోగులతో ఆర్జేడి మాట్లాడారు. అనంతపురం జిల్లాలో మాత్రం ఉద్యోగులు వెనక్కి వెళ్లిపోయారు. ఈ విషయం పైన ఉన్నతాధికారులు స్పందించి కేజీబీవీల్లో గందరగోళం లేకుండా మంచి వాతావరణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు. అయితే దీనిపైన ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారని వేచి చూడాల్సిందే.




# వైసీపీలో ఉన్నప్పుడు వెన్నుపోటుకు బలయ్యాను

- బీసీలు ఎదగడం బడా నాయకులకు నచ్చలేదు - వెన్నుపోటంటూ వారు ఆందోళనలు చేయడం హాస్యాస్పదం
- మాజీ ఎమ్మెల్యే ఓ నాయకుడి ఎదుగుదలను అడ్డుకుంటున్నారు - ప్రతిపక్ష పార్టీపై మండిపడ్డ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



హాజరైన నాయకులు, కార్యకర్తలు

**గుంతకల్లు, జూన్ 17 ప్రభాతవార్త**

వైసీపీలో ఉన్నప్పుడు తాను కూడా వెన్నుపోటుకు బలయ్యానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఆ పార్టీ నాయకులు ఇప్పుడు వెన్నుపోటు పేరుతో ఆందోళనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బుధవారం కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలనపై పట్టణంలోని బలిజ కళ్యాణమండపంలో నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మండల కన్వీనర్ రామన్నచౌదరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లా డుతూ బీసీలు ఎదగడం బడా నాయకులకు ఇష్టం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ కూడా ఓ బీసీ నాయకుడి ఎదుగుదలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్న ఆయన, గతంలో ఏ నాయకుడు చేయని అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వ హయాంలో చేస్తున్నామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సామాజిక పింఛన్లు, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం లాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ధర్మవరం గేట్ అండర్ పాస్ బ్రిడ్జి, కసాపురం బ్రిడ్జి విస్తరణ, నియోజకవర్గంలోని 12 చెరువులకు నీళ్లు అందించి మిగతా 4 లో...

# భారతదేశానికి సహజ వ్యవసాయ నమూనాగా అనంతపురం నిలవగలదు

- అనంతపురంలో 2 లక్షల ఎకరాల్లో పీఎండీఎస్ లక్ష్యం : కలెక్టర్ ఓ. ఆనంద్
- సహజ వ్యవసాయానికి తోడ్పడేలా చెట్లు నాటాలి: అటవీ శాఖ సంరక్షకురాలు యశోదాబాయి
- నాటేందుకు 10 లక్షల మొక్కలు సిద్ధం చేశాం: అటవీ శాఖ
- మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో మార్పులు అవసరం





సదస్సు ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తదితరులు , సదస్సులో మాట్లాడుతున్న ఆర్ఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి

**అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతానికి అనంతపురం జిల్లా సహజ వ్యవసాయంలో ఆదర్శంగా నిలిచి, దేశానికే మార్గదర్శకంగా మారగలదని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు. ప్రపంచ ఎడారీకరణ, కరువు నివారణ దినోత్సవం-2026 సందర్భంగా యాక్షన్ ఫ్రాటెర్నా-ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రైతుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో వాతావరణ మార్పులకు తట్టుకునే వ్యవసాయ విధానాలు, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులు, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ప్రస్తుతం జిల్లాలో 85 వేల ఎకరాల్లో సాగుతున్న సహజ వ్యవసాయం వచ్చే ఏడాదికి 2 లక్షల ఎకరాలకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ కార్యక్రమాన్ని జిల్లాలో 2 లక్షల ఎకరాల్లో అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ భూముల్లో సహజ వ్యవసాయాన్ని విస్తరించడంతో పాటు, అదనంగా 35 వేల ఎకరాల బంజరు భూమిని సాగులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నాం అని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ అనుబంధ స్టాళ్లను, నమూనా ఫారం పాండ్లను జిల్లా కలెక్టర్ సందర్శించి నిర్వాహకులను అభినందించారు.

సదస్సుకు స్వాగతం పలికిన యాక్షన్ ఫ్రాటెర్నా-ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ డా.వై.వి.మల్లారెడ్డి మాట్లాడుతూ.. వర్షపాతం స్వభావం మారిపోతోందని, కాలాలు, వాతావరణ పరిస్థితులు రైతుల నియంత్రణలో లేకపోవడంతో రైతులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మిగతా 4 లో...




# రాయితీ వేరుశెనగ విత్తనాల పంపిణీ

కంబదూరు, జూన్ 17 ,ప్రభాతవార్త




రైతులకు వేరుశెనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఖరీఫ్ సీజన్‌లో భాగంగా ప్రభు త్వం అందిస్తున్న రాయితీ విత్తన వేరుశెనగ, కందుల పంపిణీ కార్యక్ర మాన్ని కంబదూరు మండల కేంద్రం లోని రైతు సేవా కేంద్రంలో బుధ వారం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మండల వ్యవసాయ అధికారి మహేష్, స్థానిక నాయకులతో కలిసి రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరణం రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ, రైతులకు 40 శాతం రాయితీతో వేరుశెనగ విత్తనాలు అందజేస్తున్నామని తెలిపారు. రైతుల పెట్టుబడి భారాన్ని తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి పథకాల ద్వారా ఏడాదికి రూ.20 వేల వరకు ఆర్థిక సహాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులు సంతోషంగా పంటలు సాగు చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొంటూ, అర్హత కలిగిన ప్రతి రైతుకు పారదర్శకంగా విత్తనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకు విత్తనాలు అందుతాయని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తలారి ఎర్రిస్వామి, ఆవుల తిప్పేస్వామి, లింగా సురేంద్ర, మారుతి, భాష,రఫీ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వేరుశెనగ విత్తనం పంపిణీ



వేరుశెనగ విత్తనం పంపిణీ చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

కనేకల్లు జూన్ 17 ప్రభాతవార్త

కనేకల్ మండల కేంద్రంలో వేరుశనగ విత్తన పంపిణీని మండల వ్యవసాయ అధికారి జగదీష్ బాబు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్ల చేతుల మీదుగా బుధవారం పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ చాంద్ భాష మాట్లాడుతూ మండలంలో 165 మంది రైతులు విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. మండలానికి 2వేల క్వింటాలుకు అనుమతులు రాగా ఇప్పటివరకు 4 వందల క్వింటాల్ విత్తనం మండలానికి వివిధ ఆర్ ఎస్ కె లలో నిలువ చేయడం జరిగిందిఅన్నారు. ఇంకా విత్తనాల అవసరమున్న రైతులు సంబంధిత ఆర్ఎస్కె లలో సంప్రదించి నమోదు చేసుకోవాలని రైతులను కోరారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జగదీష్ బాబు క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరాజు మాజీ కన్వీనర్ లాలెప్ప ముజ్జు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పథం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పంచాయతీ అధికారి




స్వచ్ఛ పథం కార్యక్రమం దృశ్యం

బ్రమ్హ సముద్రం జూన్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని బొమ్మగానిపల్లి గ్రామమంలో పంచాయితీ రాజ్ శాఖ వారు చేపట్టిన ప్రతి బుధవారం నిర్వహించబడే స్వచ్ఛ పథం కార్యక్రమం నందు జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు పాల్గొన్నారు ఈ కార్యక్రమం నందు డీపీవో ప్రజలకు స్వచ్ఛ పథం గురించి తెలుపుతూ ప్రతి బుధవారం అన్నీ గ్రామ పంచాయితీ లలో ప్రధాన రహదారులను శుభ్రపరచడం జరుగుతుంద ని తెలియజేసారు. అలాగే "స్వచ్ఛ రథం"గురించి ప్రజలకు తెలియజేస్తూ పొడి చెత్త అయిన ప్రాస్టిక్ బాటిల్స్, అట్టలు,పుస్తకాలు, ఇనుము, సిల్వర్ వంటి వేస్టేజ్ ను స్వచ్ఛ రథం కు ఇచ్చి మీ ఇంటికి అవసరమైన నిత్యా వసర సరుకులు తీసుకోండ ని తెలియజేసారు. అలాగే చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను స్వర్ణ గ్రామం కార్యాలయంను తనిఖీ చేసారు. ఈ కార్యక్రమం లో యంపిడిఓ ఏకంబారేశ్వరయ్య, డిప్యూటీ యంపిడివో యోగేష్, పంచాయతీ అభిరుద్ధి అధికారి ఉమా మహేశ్వరీ, అనిల్ కుమార్, నాయకులు మధు చౌదరి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మాదిగ హక్కుల పోరాటం కోసం ఎల్లవేళలా ముందుంటాం

### ఏపి ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఏకగ్రీవ నియామకం

శెట్టూరు, జూన్ 17 ప్రభాతవార్త



ఎమ్మార్పీఎస్ నూతనకమిటీగా ఎంపికైన నాయకులు

మాదిగ సమాజ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన, అణచివేతకు వ్యతిరేక పోరాటం లక్ష్యంగా రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజువర్గం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా నియమించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సాకేచంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు గూనిపల్లి నాగరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మీనగ ఓబులేసు, జిల్లాఇన్‌చార్జ్ బండమీదపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సమాజంలో ఎన్నోదశాబ్దాలుగా కొనసాగుతున్న వివక్ష, అసమానతలను ఎదుర్కొంటూ మాదిగల హక్కుల సాధన కోసం ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు ఆశయ సాధనలో భాగంగా గ్రామీణ స్థాయి నుంచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మండల పరిధిలోని మాదిగ ఉపకులాల సమస్యలను గుర్తించి, వారి హక్కుల రక్షణ కోసం ప్రజల్లో చైతన్యం కల్పించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా కృషి చేయడం, సామాజిక న్యాయం సాధనకోసం పోరాటాన్ని మరింతవిస్తరించడం ఈకమిటీ ప్రధాన బాధ్యతలని వివరించారు. నూతన మండల కమిటీ సభ్యులు: మండల గౌరవ అధ్యక్షులు రామాంజనేయులు, మండల అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు రవికుమార్, అధికారి ప్రతినిధి శివన్న, ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం బాబు, మండల కన్వీనర్ బొమ్మలింగ, చివరిగా నాయకులు మాట్లాడుతూ, మాదిగల ఆత్మగౌరవం, హక్కులు, సమాన అవకాశాల కోసం జరిగే ప్రతి పోరాటంలో మండలం ఎల్లప్పుడూ ముందుండి పని చేస్తుందని స్పష్టం చేశారు. ఉద్యమ స్ఫూర్తితో ప్రజల్లో ఐక్యత పెంచి, హక్కుల సాధన దిశగా మరింత శక్తివంతమైన కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు.

# విధుల్లో మొబైల్ వినియోగం తగ్గించి ప్రజా సేవకు ప్రాధాన్యత ఇవ్వండి

### జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

పుట్టపర్తి, జూన్ 17, ప్రభాతవార్త

విధుల సమయంలో వ్యక్తిగత అవసరాల కోసం మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించి, ప్రజాసేవకు ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ట్రాఫిక్ విధుల నిర్వహణకు అవసరమైన పరికరాలను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అంకిత ట్రాఫిక్ సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ట్రాఫిక్ పోలీసులు పూర్తి నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా పీక్ అవర్స్‌తో పాటు పాఠశాలలు, కళాశాలల ప్రారంభం, ముగింపు సమయాల్లో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణ బాధ్యత అత్యంత కీలకమైనదని, పరిమిత సిబ్బందితోనూ సమర్థవంతంగా పనిచేస్తున్న ట్రాఫిక్ పోలీసులను అభినందించారు. ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీఆర్‌బీ సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి, ఆర్ ఐ వలి, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను యువతీ యువకులు సద్వినియోగ పరచుకోవాలి..

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, జూన్ 17, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూన్ 19వ తేదీన శుక్రవారం ఉదయం 900 గంటలకు పుట్టపర్తి లోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ, 15635/2, బ్రాహ్మణపల్లి రోడ్ , పుట్టపర్తి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా, నందు దాదాపు 10 కంపెనీలతో మెగా జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మెగా జాబ్‌మేళాలో 10 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని, వాటిద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ , ఏదైనా బి.టెక్, పి.జి, చదివిన వారు, 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. ఈమెగా జాబ్‌మేళాలో ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 25 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 7981541994 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/dashboard/module-drill-down?cardType=resume fromPage=home-page key=resumeలో రిజిస్టర్ చేసుకోగలరన్నారు.

# అనారోగ్యంతో అంగన్‌వాడి కార్యకర్త మృతి



అంగన్‌వాడి కార్యకర్త జయమ్మ భౌతికదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, జూన్ 17 ప్రభాతవార్త

చిలమత్తూరు మండల కేంద్రంలోని బీసీ కాలనీ అంగన్‌వాడి కేంద్రంలో పనిచేస్తున్న అంగన్‌వాడి కార్యకర్త జయమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మరణవార్తతో అంగన్‌వాడి సిబ్బంది, స్థానికులు విషాదంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న అంగన్‌వాడి సూపర్‌వైజర్ సునీతాబాయి, ప్రాజెక్టు కార్యదర్శి శోభారాణి, ఉష, పద్మ, తదితరులు జయమ్మ నివాసానికి చేరుకొని ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంగన్‌వాడి సిబ్బంది మృతురాలు జయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు.

# జిల్లా మహాసభల్లో...గోరంట్ల మండలం ఐదు మంది అధ్యక్షులు

### - సమావేశంలో పాల్గొన్న చైర్మన్‌లు...రవిమోహన్, బెల్లాలచెరువు చంద్ర, గోపాల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, పాయల రమణ



జిల్లా చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రవిమోహన్

గోరంట్ల, జూన్ 17 ప్రభాతవార్త

జిల్లా సహకార సంఘం 131వ వ ం వ ే శ జ న్ న వూ వే శాల్లో గ ో ం ో ం ట్ల మండలంలోని 5 సింగిల్ విండో కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల నుంచి గోపాల్‌రెడ్డి, పాలసముద్రం నుంచి బెల్లాలచెరువు చంద్ర, గౌనివారిపల్లి నుంచి రవిమోహన్, వానవోలు నుంచి పాయల రమణ, బూదిరి నుంచి శంకర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం చైర్మన్ కేశవరెడ్డితో గౌనివారిపల్లి సహకార సంఘం అధ్యక్షుడు రవిమోహన్ సహకార సంఘానికి కావాల్సిన రుణాలు విరివిగా మంజూరు చేయాలని, అలాగే రైతులకు వివిధ రకాల ఫర్టిలైజర్ ఎరువులు మంజూరు చేసి రైతులకు కావాల్సిన ఎరువులు సహకార సంఘాలకు కేటాయించాలని కోరారు.

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చిలమత్తూరు, జూన్ 17 ప్రభాతవార్త



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ, ఎస్ఐ

దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, చిలమత్తూరు ఎస్ఐ శ్రీధర్‌లు ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని కనిశెట్టిపల్లి, వద్దిపల్లి, నల్లరాళ్లపల్లి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు దొంగతనాల నివారణతో పాటు ప్రమాదాలను నివారించడానికి రహదారి భద్రతా చర్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలపై నేరాలు, భూ వివాదాలకు సంబంధించిన విషయాలు వంటి వివిధ ముఖ్యమైన సమస్యలపై వారు ప్రజలకు వివరించారు. ఈ కార ్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫలించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కృషి

### - నసనకోట ఎం.జె.పి బాలికల పాఠశాలలో ఇక నుంచి ఇంటర్మీడియట్..

రామగిరి, జూన్ 17 ప్రభాతవార్త




రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత , ఇంటర్మీడియట్‌కు అప్ గ్రేడ్ చేసిన ఎంజేపీ బాలికల పాఠశాల

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కృషి ఫలించింది. వెనుకబడిన ప్రాంతమైన రామగిరి మండలంలో విద్యార్థినులకు ఇక నుంచి ఇంటర్మీడియట్ స్థానికంగానే చదివే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించారు. నసనకోట ఎంజేపీ బాలికల పాఠశాలను ఇంటర్మీడియట్‌కు అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీఓ విడుదల చేసింది. రామగిరి ప్రాంతంలో చాలా ఏళ్లుగా పదవ తరగతి వరకు మాత్రమే విద్యార్థినులు చదువుకునే అవకాశం ఉండేది. రెసిడెన్షియల్ విద్య లేకపోవడంతో గ్రామీణ ప్రాంత విద్యార్థినులు పదవ తరగతి తర్వాత చదువు మాన్పించే పరిస్థితి కనిపించేది. ఈ విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే పరిటాల సునీత పరిటాల రవీంద్ర ఎంజేపీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్మీడియట్ వరకు అవకాశం కల్పించాలని.. ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితకు పలు సార్లు విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ఆమె ఎంతో కృషి చేశారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు ఇందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తాజాగా ప్రభుత్వం జీఓ నెం.6ను విడుదల చేసింది. జీ.ఓ ప్రకారం ఈ విద్యాసంత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానున్నాయి. ఎంపీసీ40, బైపిసి40 సీట్లతో మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. బుధవారం నుంచే ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరు విద్యార్థినుల నుంచి దరఖాస్తులు స్వీకరణ మొదలైంది. 10వ తరగతి లో 5వందలు ఆపై మార్కులు వచ్చిన వారు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నసనకోట ఎంజేపి బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ అన్నది ఈ ప్రాంత ప్రజల కల అని అన్నారు. ఇందుకోసం తాము చేసిన ప్రయత్నాలు ఫలించాయన్నారు. గతంలో విద్యార్థినులు 10వ తరగతి తర్వాత చదువు మానేసే పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు స్థానికంగానే ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం వచ్చిందన్నారు. ఇప్పటికే ఇక్కడ చదువుతున్న విద్యార్థినులు చదువుల్లో రాణిస్తున్నారని.. పదవ తరగతిలో కూడ మంత్రి మార్కులు సాధించారన్నారు. ఇంటర్మీడియట్‌లో కూడా ఈ పాఠశాల రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చూడాలని అధ్యాపకులకు ఎమ్మెల్యే సునీత సూచించారు.

# రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి విత్తన వేరుశనగ పంపిణీ



విత్తన వేరుశనగ పంపిణీ చేస్తున్న దృశ్యం

అగళి, జూన్ 17 ప్రభాతవార్త

ఇరిగేపల్లి గ్రామ పంచాయతీలో వేరుశనగ విత్తనాలకు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులందరికీ గురువారం పంపిణీ శారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అగ్రికల్చర్ అసిస్టెంట్ నాయజ్, సర్పంచ్ లక్ష్మి లింగరాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ మూర్తి, యూత్ లీడర్ మంజుచరణ్, బూత్ కన్వీనర్ మంజునాథ్, హరీష్ గౌడ, ఎంపిటిసి హిమంతరాజు, లింగన్న, మల్లేష్, కెఈ రీని రెడ్డి, ముకుంద రెడ్డి, రామచంచంద్రప్ప, ఈరగటప్ప, కామరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని రైతులకు అందజేశారు.

# నేడు రైతులకు వేరుశనగ విత్తనం పంపిణీ

పుట్టపర్తి టౌన్, జూన్ 17, ప్రభాతవార్త

పుట్టపర్తి మండలం పెడబల్లి గ్రామంలో నేడు విత్తన వేరుశెనగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు. పంచాయతీలో రైతులకు ఉదయం 10:30 గంటలకు విత్తన వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరవుతారు. పెడబల్లి సహకార సొసైటీ కార్యాలయం ఆవరణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఏర్పాటుచేసిన విత్తన వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# ఝాన్సీలక్ష్మీబాయి వర్ధంతి వేడుకలు

గుత్తి, జూన్ 17 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలో బుధవారం వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి 168వ వర్ధంతి, మహాకవి చిలకమర్తి లక్ష్మీనరసింహ 80వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రహ్మ సామాజిక హితకారిణి సమాజం వంటి గొప్ప కార్యకలాపాలలో లక్ష్మీనరసింహ భాగస్వాములు అయ్యారన్నారు. అదేవిధంగా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ప్రథమ స్వాతంత్ర సమర పోరాటంలో ఝాన్సీ లక్ష్మీబాయి ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబకర్, కోశాధికారి కుళ్లాయిబాబు, గౌరవాధ్యక్షుడు ఫక్రుద్దీన్, ఓబులేసు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతోనే ఆరోగ్యం

గుత్తి, జూన్ 17 ప్రభాతవార్త

ప్రతినిత్యం యోగ చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చని వక్తలు పేర్కొన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక సాధన ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో బుధవారం యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకులు కృష్ణ, రామకృష్ణలు యోగాసనాలు, ప్రాణాయామం అంశాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కృష్ణయ్య, కమిషనర్ జబ్బార్‌మియా, మేనేజర్ రాంబాబు, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్‌చౌదరి, రమేష్, గోపాల్, నజీర్, షఫీ, ఎంకప్ప, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు యోగా చేస్తున్న దృశ్యం

# రాష్ట్రస్థాయి యోగాంధ్ర పోటీలకు ఉరవకొండ విద్యార్థులు

### - నేడు, రేపు ఎన్టీఆర్ జిల్లా గుంటుపల్లి గ్రామంలో పోటీలు



రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో యోగ గురువు తాటికొండ వెంకట్

ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి యోగాంధ్ర-2026 పోటీలకు ఉరవకొండ మండలానికి చెందిన 13 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఉత్తర్వులు వెలువరించారని యోగా గురువు తాటికొండ వెంకట్ బుధవారం తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలోని డాన్ బాస్కో పాఠశాలలో ఈనెల 18, 19 తేదీల్లో రెండు రోజులపాటు రాష్ట్రస్థాయి పోటీలు జరగనున్నాయి. సోలో యోగ జూనియర్ విభాగంలో సి.హర్షవర్ధన్, సింక్రొనైజ్డ్ గ్రూప్ యోగ బాలికల జూనియర్ విభాగంలో పోటీలకు కె.మోహిత, కె.మోక్షిత, ఎ.సాత్విక్, సి.హర్షవర్ధన్, సింక్రొనైజ్డ్ గ్రూప్ యోగ బాలుర జూనియర్ విభాగంలో పోటీలకు గోపాలం గిరిధర్, కట్టుబడి లక్ష్మీరాఘవ, బండారు హర్షవర్ధన్ ఎంపికయ్యారు. సోలో యోగ (ఆసన, ప్రాణాయామం) సీనియర్ విభాగంలో అలర్వి శైలజ, యోగ సాంగ్ విభాగంలో భరణి, యోగ స్లోగన్ విభాగంలో గోపాలం గిరిధర్, యోగ క్విజ్, ఫోటోగ్రఫీ విభాగాల్లో టి.సృజన ఎంపికయ్యారు. వీరు బుధవారం ప్రత్యేక బస్సులో జిల్లా కేంద్రం నుంచి పోటీలకు బయలుదేరారు. విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శుభాకాంక్షలు తెలిపి సాగనంపారు.

# మళ్లీ బలపడుతున్న ఎండలు..!

### - పగటి ఉష్ణోగ్రత పెరుగుతుండటంతో ఉక్కపోత

### - మూడు రోజులుగా చినుకు జాడే కరువైన వైనం

ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త



ఉరవకొండలో మధ్యాన్నం ఒంటి గంట సమయంలో ఎండ కారణంగా జన సంచారం తగ్గిన ప్రధాన రహదారి

ఎండ తీవ్రత మళ్లీ పెరుగుతోంది. పగటి ఉష్ణోగ్రతలు క్రమేనా పెరిగిపోయి దాదాపు 40 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంటోంది. రుతుపవనాల ప్రవేశంలో ఇటీవల నాలుగైదు సార్లు ఒక మోస్తారు నుంచి భారీ వర్షాలు పడగా వాతావరణం చల్లబడుతోందని అనుకున్న క్రమంలో గత మూడు రోజులుగా చినుకు జాడే లేకపోగా ఉష్ణోగ్రతలు మళ్లీ పెరిగిపోతుండటంతో ఉక్కపోతలతో ప్రజలు సతమతమవుతున్నారు. ఉదయం 10 గంటలు దాటితే బయటకు వెళ్లాలంటే జంకే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎల్‌నిలో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉంటాయని వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేసినట్టుగానే వాతావరణంలో మార్పులు చోటు చేసుకొంటున్నాయి. రైతులు ఇప్పటికే సేద్యం పనులు ప్రారంభించగా మంచి పదునైన వర్షాలు కురిస్తే వేరుశెనగ సాగుకు సిద్ధమవుతున్నారు. అయితే ఎండలు మళ్లీ పెరిగిపోయి వర్షాలు జాడే లేకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు.

# పిల్లలపల్లి యస్ఐఆర్‌లో పాల్గొన్న తహసీల్దార్ సుమతి

బ్రమ్హసముద్రం జూన్ 17 ప్రభాతవార్త



ఎస్ఐఆర్ పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిదిలోని పిల్లలపల్లి గ్రామం యస్ ఐ ఆర్ ఓటర్ సర్వే కార్యక్రమం లో పాల్గొన్న తహసిల్దార్ సుమతి పాల్గొనడం జరిగింది బిఎల్ఓ లు సక్రమంగా విధులు నిర్వహణసపై తనికి నిర్వశించారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, మండల బూత్ కమిటీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందప్ప, గ్రామ బూత్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, భీమన్న, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం ఆనందం

### మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్

పెనుకొండ జూన్ 17 ప్రభాతవార్త




యోగ శిక్షణా దృశ్యం

యోగాతో ఆరోగ్యం ఆనందం కలుగుతాయని పెనుగొండ మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో మంత్రి సవిత సూచన మేరకు పెనుకొండ పట్టణంలోని కాశీవిశ్వేశ్వర ఆలయం ప్రాంగణంలో మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం యోగ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయం సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, ఓంశాంతి హేమలత సిస్టర్, పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు యాదవ్, టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, కౌన్సిలర్లు గీత హనుమంతు, టిడిపి నాయకులు కృష్ణమూర్తి, ప్రభంజన్ స్వామి, సోము, బిజెపి నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి సతీమణిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ

రొళ్ల జూన్ 17( ప్రభాతవార్త):



మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచిస్తున్న మాజీ ఎమ్మెల్సీ

రొళ్ల మండలం వన్నారన్న పల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ పాండురంగప్ప సతీమణి సుధామణి బుధవారం పాముకాటుకు గురయ్యారు. హుటాహుటీనా మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆసుపత్రికివెళ్లి ఆమెనుపరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే ఆమెత్వరగాకోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలతో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# రైతాంగ సంక్షోభంపై పోరుకు సిద్ధం

## - జూన్ 30న విజయవాడలో మహా ధర్నా! - అనంతపురంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం - కూటమి పాలనలో అటకెక్కిన రైతు హామీలు - చిరుతల మల్లికార్జున ధ్వజం

అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో రైతులు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మహా ధర్నాను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా కేంద్రం లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ.. రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. పంటలు పండకపోవడం, పండిన పంటల కు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోయారని తెలిపారు. అప్పులు తీర్చలేక అనేక మంది రైతులు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి రూ.2 లక్షల వరకు రైతు రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయే రైతులకు ఉచిత పంటల బీమా పథకాన్ని నిరంతరాయంగా కొనసాగించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వ్యవసాయంలో పెట్టుబడి భారం తగ్గించేలా ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, డీజిల్ ధరలను నియంత్రించాలని, రైతులకు గిట్టుబాటు



మాట్లాడుతున్న చిరుతల మల్లికార్జున

ధరల గ్యారెంటీ చట్టాన్ని తీసుకు రావాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేశారు. అన్నదాత సుఖీభ వ నిధులను ఎకరాకు రూ.10 వేల వరకు పెంచాలని, 50 సంవత్స రాలు దాటిన ప్రతి రైతుకు నెలకు రూ. 1,500 పింఛన్ ఇవ్వాలని కోరారు. కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు మంజూరు చేసి అన్ని సం క్షేమ పథకాలు వర్తింపజేయాల ని పేర్కొన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, వ్యవసాయ యంత్రాలు, విత్తనాలు, ఎరువులపై సబ్సిడీల పెంపు వంటి అంశాలపై కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జూన్ 30న విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే మహా ధర్నాకు జిల్లా వ్యాప్తంగా రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికు లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నాయకులు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షు డు డి.చెన్నప్ప యాదవ్, ఉపాధ్యక్షులు సెట్టూరు నరసింహులు, వెంకట రాముడు యాదవ్, లలితమ్మ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.టి. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఏటీఎంను ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దుండగులు

బుక్కరాయసముద్రం జూనన 17 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ కు కూతవేటు దూరంలో అనునిత్యం రద్దీగా ఉన్న తాడిపత్రి- అనంతపురం ప్రధాన రహదారి ప్రక్కన పాత గ్రామీణబ్యాంకు సమీపంలో ఉన్న ఎస్‌బిఐ ఏటిఎంను మంగళవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు ముగ్గురు టాఫ్‌లేని బొలేరా వాహనంలో వచ్చి ఏటిఎం మిషన్‌కు తాళ్ళతో కట్టి వాహ ణంతో బలవంతగా లాగి ఏటిఎంను వాహణంలో వేసుకొని బుక్క రాయసముద్రంలోని తేరుబజారుగుండా వెళ్లిపోయి, ఏటీఎంలోని నగదు తీసుకొని ఏటీఎంను శింగనమల మండలం ఆకులేడు గ్రామ సమీపం లోని వ్యవసాయ పొలాల్లో పారవేసి వాటిపై పెట్రోల్ పోసి తగలబె ట్టారు. అక్కడ నుండి దుండగులు పారిపోయారు. తెల్లవారు ఝామున స్థానికు లు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సిఐ సుబ్బరాయుడు, ఎస్ఐ రాంప్ర సాద్ సంఘటన స్థలానికి చేరుకొని పోలీసు ఉన్నత అధికారి జిల్లా ఎస్పీకి



దుండగులు ధ్వంసం చేసిన ఏటిఎం



వ్యవసాయ పొలాల్లో ఏటీఎంను తగల బెట్టిన దృశ్యం

సమాచారం తెలియజేసి, దర్యాప్తు ప్రారం బించారు. సమాచారం తెసుకున్న ఎస్‌బిఐ బ్యాంక్ సిబ్బంది అక్కడికి వచ్చి పరి శీలించగా ఏటీ ఎంలో 15 లక్షల 84 వేలు రూపాయలు అందులో ఉన్నాయని తెలియజేశారు.

# మహిళలను కించపరచడం వైసీపీ నీచ సంస్కృతి - ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం జూన్ 17 ప్రభాతవార్త

రాజకీయాల్లో విభేదాలు సహజం ప్రభుత్వ విధానాలను విమర్శించే హక్కు ప్రతి ప్రతిపక్షానికి ఉంది విమర్శల పేరుతో మహిళల వ్యక్తిత్వాన్ని రూపాన్ని ఆత్మగౌరవాన్ని కించపరచడం ఏ మాత్రం సమర్థనీయం కాదని ఎం పీపీ దాసరి సనీత ఆరోపించారు. బుదవారం విలేకర్లసమావేశంలో మాట్లడుతూ రాష్ట్ర హోంమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న వంగలపూడి అనిత పనితీరు పై వైసీపీ నాయకులు మాట్లడకుండా ఆమె వ్యక్తిగత రూపాన్ని మేకప్‌ను లక్ష్యంగా చేసుకొని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను అత్యంత అభ్యంతరకరం, మహిళా సమాజాన్ని అవమానించే విధంగా ఉన్నాయన్నారు.

ఇలాంటి వ్యాఖ్యలు కేవలం హోంమంత్రి అనితకే కాదూ ఆత్మ విశ్వాసంతో, హుందాగా జీవించే ప్రతి మహిళను కించపరచ డమే, మహిళలు ఎలా దుస్తులు వేసుకోవాలి ఎలా కనిపించాలి అనేది వారి వ్యక్తిగత స్వేచ్ఛ దానిని రాజకీయ విమర్శలకు ఆయుదంగా మార్చడం మహి ళల గౌరవాన్ని దెబ్బతీయడమే, మహిళా గౌరవం గురించి గొప్పలు చెప్పుకొనే వైసీపీ నాయ కత్వం తమ పార్టీ నేతలు ఇలా ంటి వ్యాక్యలను ఖండిస్తు ందా లేక మౌనంగా



మాట్లడుతున్న ఎంపీపీ దాసరి సునీత

సమర్థిస్తుందా అనే ప్రశ్నకు సమాదా నం చెప్పాలన్నారు. దళిత మహిళ ఆత్మ విశ్వాసంతో హుం దాగా అందగా కనిపిస్తే వైసీపీ నేతలు ఎందుకు మాట్లడుతు న్నారు. ఇదేనా మీరు చెప్పే సా మా జిక న్యాయం అని ప్రశ్నం చారు. వైసీపీకి మహిల లను అవమానించే చరిత్ర కొత్తదికాద"న్నారు. గతంలో మహిళా ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకుల కుటుంబ సభ్యలు అమరా వతి మహిళల పై అనుచిత వ్యాఖ్యలు జరిగిన సందర్భాల్లో కూడ వైసీ పీ నాయకత్వం స్పందించలేదని గుర్తుచేవారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు శింగనమల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శైలజ, రాజేశ్వరి, చాముండమ్మ తోపాటు జనచైతన్య కాలని మహిళలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎంపీపీ

బుక్కరాయసముద్రం జూన్ 17 ప్రబాతవార్త

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం విత్తు నుంచి విక్రయ ందాకా రైతు లాభదాయకమైన వ్యవసాయం చేయాలన్నదే ముఖ్య మంత్రి చంద్రబా బునాయుడు సంకల్పమని ఎంపీపీ దాసరి సునీత అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని 4వ సచివాలయం పరిదిలోని రైతు సేవా కేంద్రంలో రైతులకు సబ్సిడి వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్బంగా వారు మాట్లడుతూ రైతులకు సకాలంలో 40% సబ్సిడీతో వేరుశనగ విత్తనాన్ని అందిస్తున్నామన్నారు. అనంతరం సిగింల్ విండో అధ్యక్షుడు కేశన్న మాట్లడుతూ విత్తనంతోపాటు రైతులకు ఎరువులు సకాలంలో అందజేస్తామ న్నారు. రైతులకి ఏపిఏఐఎంఎస్ యాప్ ద్వారా యూరియా, డిఏపి, అందజేస్తామన్నారు. వెబ్ లాండ్ యాప్‌కు అను సందా నంచేసి రైతుకు ఎంత విస్తీర్ణం ఉందో, ఏ పంటవేశారో తెలుసుకొని వాటికి అనుగుణంగా శాస్త్రవేత్తలు సూసించిన విధంగా ఎరువులు యాపన ద్వారా విక్రయిస్తామన్నారు. మండల కన్వీనర్ లక్ష్మీనారాయన మాట్లడుతూ ఈ నెలలోనే 2026 సంవత్సరానికి సంబందించి అన్నదాత సుఖీభవ పిఎంక



సబ్సిడీ వేరుశనగవిత్తన కాయలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ సునీత

ిసాన్ నిధులను మెదటి విడుతగా 7వేల రూపాయలను రైతుల ఖాతాలో జమచేయడం జరుగు తుందన్నారు. ఓబులపతి మాట ్లడుతూ కూటమి ప్రభుత్వ ంలో రైతులకు అండగా నిలుస్తోంది. రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు పండించి పంటలకు గిట్టుబాటు ధర లబించనప్పుడు మద్దతు ధరతో ప్రభుత్వమే కొం టుం దన్నారు. పొడరాళ్ళ రవీంద్ర మాట్లడుతూ కూటమి ప్రభుత్వం సూక్ష్మసేద్య పరికరాలు ఎస్సీ ఎస్టీ రైతులకు 100% మిగత రైతులకు 90% సబ్సిడీతో అంది స్తున్న మన్నారు. ఈ కార్యక్ర మంలో మండల వ్యవ సాయా ధికారి శ్యామ్‌సుంద"ర్‌రెడ్డి, రైతు సేవా కేంద్రం ఇన్‌చార్జి తిరుమ లేష్, రైతులు పాల్గొన్నారు.

# గత సంవత్సరం బదిలీ అయి ఇంతవరకూ రిలీవ్ కానీ ఉపాధ్యాయులను తప్పక రిలీవ్ చేయాలి - ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి

అనంతపురం న్యూటౌన్, జూన్ 17 ప్రభాతవార్త

గత ఏడాది బదిలీ కాబడి ఇంతవరకూ రిలీవ్ కాని వారు వివిధ కేటగిరీల లో దాదాపు 160కి పైబడి జిల్లా లో ఉపాధ్యాయులు ఉన్నారని వారిని తక్షణమే రిలీవ్ చేయాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిలీవర్ లేకపోతే అకాడమిక్ చివరి తేదీ ఏప్రిల్ 23 న తప్పక రిలీవ్ చేయాలని కోరారు. చివరి పని దినం రోజు కొత్త పాఠశాలలో చేరినప్పటికీ మరీ జూన్‌లో అక్కడికే రావాలని అధికా రులు అంటున్నారని రిలీవ్ కాని ఉపాధ్యాయులు వాపోతున్నారు. మారిన పుస్తకాలు ఉపాధ్యాయులు చదువుకొని బోధించడానికి ప్రతి ఉపాధ్యా యునికి తన సబ్జెక్ట్‌లో ఒక టేబుల్ కాపీ అధికారులు సరఫరా చేయడం లేదు. మరి కొత్త పాఠ్యాంశాలు బోధించాలంటే ఉపాధ్యాయులకు తన దగ్గర తప్పకుండా పాఠ్యపుస్తకం ఉండాలి. ప్రభుత్వ అధికారులు ఉపాధ్యాయులకు ఒక పుస్తకం ఇవ్వకపోవడం అన్యాయమని తప్పకుండా టేబుల్ కాపీ సరఫరా చేయాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి డిమాండ్ చేశారు.

# నగరంలో మూసివేసిన ఎస్సీ హాస్టల్‌ను ఓపెన్ చేయాలి

## - ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన

అనంతపురం న్యూటౌన్, జూన్ 17 ప్రభాతవార్త

ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల కేజీబీవీ హాస్టల్ విద్యా ర్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 2500 నుంచి 3000 రూపాయలకు పెంచాలని ఏఐఎస్ఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్ర హం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐ ఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లా డు తూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్క రించా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతపురం నగర నడిబొ డ్డున దివ్యశ్రీ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఎస్సీ హాస్టలను మూసి వేసి దాదాపు పది సంవత్సరాల పైబడి కావస్తుంది ఆ హాస్టల్ మర మ్మతుల కోస



నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ం నిధులు కేటాయించి తక్ష ణ మే మూసివేసిన హాస్టల్ను తెరవాలని డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ జిల్లా కోశా ధికారి ఆంజన ేయులు జిల్లా ఆఫీస్ బేరర్స్ వెంకట్ నాయక్ వంశీ చందు మం జునాథ్ ఉమా మహేష్ నవీన్ నగర నాయకులు నాని సుశీత్ బాబ్జా న్ కార్తిక్ యశ్వ ంత్ జయంత్ మనోహర్ సురేష్ రాము అ భిషేక్ తదితరులు పాల్గొ న్నారు.

# ఫీజుల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలి

అనంతపురం న్యూటౌన్, జూన్ 17 ప్రభాతవార్త

కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ ప్రభుత్వని డిమాండ్ చేశారు. అనంతనగర్‌లో జేఏసీ కార్యాలయం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ..ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక రకాల పేర్లతో టెక్నో, సి బ్యాచ్, ఏం బ్యాచ్, ఐపీఎల్, ఒలంపియాడ్, స్పార్క్, సీబీఎస్ఈ వివిధ రకాల రూపంలో కరువు జిల్లాలో 1వ తరగతికి రూ.1,00,000 నుంచి 1,50,000 ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారంటే కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థి తల్లిదండ్రులను ఏ విధంగా దోపిడీకి పాల్పడుతున్నారో అర్థమవుతుందన్నారు.. అలాంటి విద్యాసంస్థలైన



మాట్లాడుతున్న జేఏసి నేతలు

నారాయణ, శ్రీ చైతన్య, కేశవరెడ్డి, భాష్యం, యస్ ఆర్, ది ట్రేలీస్, హెచ్ పి ఎస్, గ్లోబల్, మాంటిసోరి, రఘు సైనిక్ స్కూల్ వంటి విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చే విధా నాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పక్కన ఉన్న తమిళనాడు రాష్ట్రా తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రత్యేక ఫీజుల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేసి, కార్పొరేట్ పాఠశాలలు మరియు కళాశాలలు అక్రమ ఫీజులను నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమం జేఏసీ జిల్లా కార్యదర్శి వెలుగు ప్రశాంత్, రవి, గోవింద్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ 2026 లో భాగంగా 3,53,890 ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ జూన్ 17 ప్రభాతవార్త

ఎస్ఐఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా 3,53,890 ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి బిఎల్ఓల ద్వారా ఇంటింటి సందర్శనలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 2,226 మంది బిఎల్ఓలు ఉండగా, 20,38,523 ఓటర్లు ఉన్నారని, అందులో బుధవారం సాయంత్రం 6 గంటల వరకు 3,53,890 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 17.36 శాతం ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందని తెలిపారు. అందులో 3,476 ఎన్యుమరేషన్ ఫారాలను (0.17 శాతం) తిరిగి తీసుకుని అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్ఐఆర్ లో భాగంగా జూన్ 15 నుండి జూలై14 వరకు బిఎల్ఓల ద్వారా ఇంటింటి సందర్శనలు చేసి రెండు ఎన్యుమరేషన్ ఫారాలు జరుగుతుంది మరియు అందులో ఒక పూరించిన ఎన్యుమరేషన్ ఫారం తిరిగి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బిఎల్ఏలు, రాజకీయ పార్టీలు సహకారాన్ని అందించాలన్నారు.

# రజక కమ్యునిటి హాలు అభివృద్ధి కమిటీ ఎంపిక

అనంతపురం న్యూటౌన్, జూన్ 17 ప్రభాతవార్త

గంగానగర్ సమీపంలో గల అరుణోదయ కాలనీలో ఉన్న దోబిఘాట్‌లో రజకుల సంక్షేమం కొరకు వివిధ దశలలో ఒక కమ్యూనిటి హాలు నిర్మిం చడం జరిగింది. అయితే అది ఇంకా అసంపూర్తిగానే ఉంది. దీనిని అభివృద్ధి పరిచి ఉపయోగంలోకి తీసుకురావాలని ఒక అభివృద్ధి కమిటిని ఏర్పాటు చేయడం చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అభివృద్ధి పరచి పేదలందరికి అందుబాటులోకి తేవాల తీర్మానించినట్లు తెలిపారు. నూతన కమిటీ గౌరవాధ్యక్షులు గాండ్లపల్లి నాగరాజు, అధ్యక్షలు బి.హరికృష్ణ, ప్రధానకార్య దర్శి సంగాల ఆనంద్, ఆర్థిక కార్యదర్శి మాలపాటి వెంకటేష్, సహాధ్యక్షులు సి.బయ్యన్న, మహేష్, మహిళా కార్యదర్శి సి.భాగ్యశ్రీ, గౌరవ సలహా దారులు డైరెక్టరు రామాంజినేయులు, డైరెక్టరు పరమేష్, మాజీ కార్పోరేటర్ మాలపాటి శ్రీనివాసులు, చాకలి ఎర్రిస్వామిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. అదే విధంగా సాంకేతిక సలహాదారులు హెచ్ఎల్‌సి శంకర్, వీరితోపాటు పలువురిని ఎన్నుకున్నట్లు తెలిపారు. గతంలో ఆర్డిటి సౌజన్యంతో కొంత భాగం, ప్రజా ప్రతినిధుల సలహాకారంతో కమ్యునిటీ హాల్ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటికీ అది అసంపూర్తిగానే ఉంది. ఇంకా కావాల్సిన వసతులు ప్రహరీగోడ, వంటశాల, మరుగుదొడ్లు, స్నానాల గదులు, వధు వరులకు ప్రత్యేక గదులు మొదలైన మౌలిక వసతులు కల్పించాల్సి ఉందన్నారు. అందుకే దీని అభివృద్ధి పరచడం కోసం ఒక నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

# అంతర్జాతీయ యోగ దినోత్సవము పురస్కరించుకొని యోగ అవగాహన ర్యాలీ

అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో అంతర్జాతీయ యోగ దినోత్సవము పురస్కరిం చుకొని యోగ అవగాహన ర్యాలీ 19-6-2026 రోజు ఉదయం 6.45 గంటల నుండి నిర్వహించ తలపెట్టినారు. ఈ కార్యక్రమంలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ అనంతపురము, వివేకానంద యోగ కేంద్ర, పతంజలి యోగ, బ్రమ్హకుమారిస్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, సత్య సాయి ధ్యాన మండలి, రామ కృష్ణ సేవ సమతి, ఇషా ఫౌండేషన్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విద్యార్థులు, ఇతర యోగ సంస్థలు అందరూ కలిసి పట్టణ ప్రజలకు యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేయటానికి, ఆదివారం జరగబోయే 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనే యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయటానికి శుక్రవారం ఉదయం 6.45 గంటలకు ఆర్ట్స్ కాలేజీ నుండి ర్యాలీని నిర్వహిస్తున్నరు. కావున పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ అనంతపూర్, వివేకానంద యోగ కేంద్ర అధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి అన్ని యోగ సంస్థల తరపున ఒక ప్రకటన ద్వారా తెలియజేయుచున్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ జూన్ 17 ప్రభాతవార్త

అయా ఇంజనీరింగ్ శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఆర్.అండ్.బి, పంచాయతీ రాజ్, ఇతర ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఇంజనీరింగ్ సెక్టార్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపడుతున్న అన్ని రకాల ఇంజనీరింగ్ పనులు ఏ దశలో ఉన్నాయి, ఎంత పని పూర్తి అయ్యింది ఆరా తీసి, ఆయా పనులను వేగవంతంగా చేపట్టి సకాలంలో, గడువులోగా పూర్తి చేయలని ఆదేశించారు. ఆయా ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, పిఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, ఆర్.అండ్.బి ఈఈ రాజగోపాల్, ఏపిఈడబ్ల్యుఐడిసి ఈఈ రమణారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధ్వంసమైన చెక్ డ్యాంను పునర్ నిర్మించండి

## - బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి



చెక్ డ్యాంను పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

శింగనమల, జూన్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకులేడు గ్రామంలో ధ్వంసమైన పీర్ల వంక చెక్ డ్యాంను బుధవారం బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పీర్ల వంక చెక్ డ్యాంలో నీరు చేరితే ఆకులేడు, మదిరేపల్లి గ్రామాలకు ఎంతో ఉపయోగం అని ఈ గ్రామాల్లో భూ గర్భ జలాలు పెరిగి సుమారు 1000ఎకరాల వ్యవసాయ బూములకు చెందిన బోర్లకు నీటి లభ్యత పెరుగుతుందన్నారు. గ్రామంలో తాగునీటి అవసరాలు కూడా తీరుతాయని ప్రస్తుతం చెక్ డాంకు గండిపడటంతో వర్షం నీరు వృథాగావెళ్లిపోతోందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి గండిపడిన ప్రాంతాన్ని పరిశీలించి అత్యవసర మరమ్మత్తులు చేపట్టి, చెక్‌డ్యాంను పునర్ నిర్మించాలని కోరారు.

# పొలంలో ఏటిఎం మిషన్

శింగనమల, జూన్ 17 ప్రభాతవార్త



ఎస్ఎంఎల్01 : పొలంలో ధ్వంసమైన ఏటిఎం మిషన్

మండల పరిధిలోని ఆకులేడు గ్రామ సమీపంలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు పొలంలో ఏటిఎం మిషన్‌ను పెట్రోల్ పోసి అంటించి ధ్వంసం చేసి వెళ్లారు. స్థానికులు ఉదయం గమనించి పోలీసులకు సమాచా రాన్ని అందించడంతో వెంటనే స్పందించి పోలీసులు ఏఎస్ఐ చితంబరప్ప సంఘటన స్థలానికి చేరుకుని బుక్కరాయ సముద్రం మండలంలో చోరీ చేసిన ఏటిఎం మిషన్‌ను దుండగులు ఆకులేడు గ్రామ సమీంలో ఏటిఎం బాక్సులోని నగదును తీసుకుని మిషన్‌ను తగలబెట్టి వెళ్లినట్లు వారు గుర్తించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గార్లదిన్నెలో రాయితీ వేరుశెనగ విత్తనాల పంపిణీ ప్రారంభం..కోటంక, మర్తాడు, గార్లదిన్నె, శిరివరం, కనంపల్లి రైతు సేవా కేంద్రాల్లో పంపిణీ..



గార్లదిన్నెలో రైతులకు రాయితీ వేరుశెనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు..

గార్లదిన్నె, జూన్ 17,ప్రభాతవార్త:

మండలంలోని కోటంక, మర్తాడు, గార్లదిన్నె, శిరివరం, కనంపల్లి రైతు సేవా కేంద్రాల్లో రాయితీ వేరుశెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. కే6 రకం వేరుశెనగ విత్తనాల 30 కిలోల బ్యాగ్ పూర్తి ధర రూ.3,060 కాగా, రూ.1,224 రాయితీతో రైతుల వాటా రూ.1,836 మాత్రమే ఉంటుందని తెలిపారు. ఒక్కో రైతుకు గరిష్ఠంగా మూడు బ్యాగులు అందజేస్తామని చెప్పారు. అలాగే ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కింద ఎల్ఆర్‌జీ105, ఎల్ఆర్‌జీ13333 రకాల కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీలుగ విత్తనాల పంపిణీ కూడా నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ పాండు రంగనాయకులు, గుత్తా హరి, రామకృష్ణ, శ్రీనివాసులు, వెంకటేశు, ఏఈవో హరి, రైతు సేవా కేంద్రం సిబ్బంది నాగలత, ఉషా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ కలిసిన సిఐ



జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నాలుగో పట్టణ సీఐ

అనంతపురం క్రైమ్ జూన్ 17 ప్రభాతవార్త అనంతపురం నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్య తలు స్వీకరించిన మస్తాన్ బుధవారం జిల్లా ఎస్పీ జగదీష్ ని కలిశారు. ఎస్పీ క్యాంపు కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సి.ఐ మస్తాన్ కు పలు సూచనలు చేశారు. నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రౌడీయిజం, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు.

# 19న ఫాదర్ ఫెర్రర్ వర్ధంతి

అనంతపురం సప్తగిరి సర్కిల్, జూన్ 17 ప్రభాతవార్త 19 వతేదీ శుక్రవారం ఉదయం 10 గం లకు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్మారక కమిటి మరియు ఎస్సీ, ఎస్టీ జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో అనంతపురము కలెక్టరేట్ ఎదు రుగా నున్న ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ హెచ్. నాగ లింగయ్య, సాకే హరి తెలిపా రు. బుధవారం విశాలా ంధ్ర బుక్ హౌస్ లో ఈ కార్యక్ర మాని కి సంబంధించిన కరపత్రా లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంతపుర ము జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేసిన ఫాదర్ ఫెర్రర్ సేవలను మరువలేనివి అని కొనియాడారు. ఈ వర్ధంతి కార్యక్ర మానికి మంత్రులు పయ్యావు ల కేశవ్, సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మె ల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసా ద్, అమిలినేని సురేంద్ర బాబు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్, విశాల ఫెర్రర్, ఆర్డీటీ డైరెక్టర్లు, జిల్లా లోవున్న ప్రముఖ రచయితలు, కవులు సుప్రసిద్ధ సంఘం సేవకులు, ఫాదర్ ఫెర్రర్ అభిమానులు, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ నాయకులు కార్యక్రమానికి విచ్చేస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు తోట నాగరాజు, శంకర కుళ్ళాయప్ప, దాసరి ఆదినారాయణ, శింగరాయని శ్రీనివాసులు, నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, ANNALDAS SEJAL KIRAN (Old Name) residing at Sai Pavan Residency-3, Gopuram Road, Puttaparthi, Sri Satya Sai District, AP-515134, That I have changed my Name and Surname **ANNALDAS SEJAL KIRAN** (old name) to **SEJAL** (New Name) Hence forth my name will be called as **SEJAL** for all purposes.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియ చేయడమేమనగా మా కక్షిదారుడు అయిన మేడా అరవింద కుమార్, తండ్రి మేడా రామనాథ్, నివాసం డోర్ నెం.11-165, M.S.Mansions, సుభాష్ రోడ్, అనంతపురం గారికి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ నెంబర్ 72/2014 తేది:27-01-2014, మేడా రామనాథ్, తండ్రి లేట్ మేడా సుబ్బయ్య శెట్టి, నివాసం డోర్ నెం. 11-165, సుభాష్ రోడ్, అనంతపురం మరియు 70/2014 తేది:27-01-2014 మేడా సాయిబాబా ప్రసాద్, తండ్రి లేట్ మేడా సుబ్బయ్య శెట్టి, నివాసం డోర్ నెం.17-1-168, గుత్తి రోడ్, అనంతపురం గార్ల పేరుతో వున్న ఒరిజినల్ డాక్యుమెంట్ నార్పల నుండి టూ వీలర్‌లో Groundnut seeds కొనుక్కోవటానికి వెళ్తుండగా పోగొట్టుకొని పోయినవి కావున తమ వద్ద ఒరిజినల్ లింక్ పత్రములు నకలు మాత్రమే వున్నవని తెలిపియున్నారు. ఈ విషయం గురించి BKS పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసిఉన్నారు. కావున ఎవరికైన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి సదరి పత్రములు గురించి గానీ ఆక్షేపణలున్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల మాకు తెలుపగోరుచున్నాము.

షెడ్యూలు

అనంతపురం రి.డి. అనంతపురం సబ్.డి.కు చేరిన, అనంతపురం నగర పాలక సంస్థ ఏరియా లోని ఆస్తి వివరము. వార్డు:11,T.S.No:1998-3 పైకి, A.C.1.72 పైకి,A.C.1.32 పైకి,A.C.0.06.75 ఈ పైకి, A.C.0.03.357,H.S.0.014 **చెక్కుబంది: తూర్పు:** యిదే టి.యస్.నెం. 1998/3 లోని ఎ.0.6.75 సెంట్లు పైకి మిగతా నా స్వంత ప్లాటు, **దక్షిణం:** మేడా రామనాథ్ గారి ఎ.0.13.605 సెంట్లు గల బయలు మరియు రస్తా, **పడమర:** నాకున్న మరియు మేడా రామనాథ్ గారి ఆస్తులకు రాకపోకలకు గాను నా గ్రాండ్ ఫాదర్ అయిన లేట్ మేడా సుబ్బయ్యశెట్టి గారు వదిలిన (తూ-ప: 17 అడుగులు, ఉ-ద 78అడుగులు ) రస్తా, **ఉత్తరం:** సుబాష్ రోడ్డు. **కొలతలు:** తూర్పు దిశన: ఉత్తరం-దక్షిణం: 78 అడుగులు లేక 23.77 మీటర్లు. పడమర దిశన: ఉత్తరం-దక్షిణం 78 అడుగులు లేక 23.77 మీటర్లు, దక్షిణ దిశన: తూర్పు-పడమర: 20 1/2 అడుగులు లేక 6.25 మీటర్లు. ఉత్తర దిశన: తూర్పు-పడమర: 17 అడుగులు లేక 5.18 మీటర్లు

Shaik Mahammad Rafiq
Advocate, Anantapuramu
Cell : 9848888534

# రాయితీ విత్తన వేరుశనగ పంపిణీ ప్రారంభం

## - మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్

శింగనమల, జూన్ 17 ప్రభాతవార్త

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం రైతు సేవా కేంద్రంలో 40 శాతం రాయితీతో వేరుశనగ విత్తనం పంపిణీ ప్రార ంభించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వే ష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మీనారాయణ, శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు, రాష్ట్ర నాయీబ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ ఆదినారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



రాయితీ విత్తన వేరుశనగ పంపిణీ చేస్తున్న దృశ్యం

04ATP17.qxd:04ATP17.qxd 18/06/26 11:01 PM Page 1



## హోం మంత్రి అనిత పై వైసీపీ మాజీ మంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలు సమర్ధనీయం కాదు - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, జూన్ 17, ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పై వైకాపాకు చెందిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని రాష్ట్ర మహిళలందరికీ భేషరతుగా క్షమాపణ చెప్పాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి డిమాండ్ చేశారు. రాజ్యాంగ పదవిలో గౌరవ ప్రదమైన స్థానంలో ఉన్న ఒక రాష్ట్ర మహిళా హోం మంత్రిపైనే వైసీపీకి చెందిన మాజీ మంత్రి అమర్నాథ్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే మీడియాకు ఒ ప్రకటనలో తెలిపారు. మహిళలను అవమానించేలా మాట్లాడడం ఏ మాత్రం మంచిదికాదన్నారు.

ఇలాంటి వ్యాఖ్యలను ఎవరు కూడా సమర్ధించరని,దీనికి వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి తక్షణం స్పందించి గుడివాడ అమర్ నాథ్ పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఉపాధ్యాయురాలిగా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన అనిత ప్రస్తుతం కూటమి పార్టీలో మహిళల పక్షపాతిగా రాష్ట్ర హోం మంత్రిగానే కాకుండా రాజకీయాల్లో కొన్ని పర్యాయాలుగా ఆమె అద్భుతంగా రాణిస్తున్నారని కొని యాడారు. ఎవరితో నైనా రాజకీయ విభేదాలు ఉంటే వాటి విధానాలపై చర్చిం చాలే గాని వ్యక్తిగత దూషణల జోలికి వెళ్ళడం మంచిదికాదన్నారు. రాజకీ యాల్లో ఇలాంటి కొందరి వ్యాఖ్యల వల్ల రాజకీయాల్లో హుందాతనం ,నైతిక విలువలు బాగా దిగజారిపోతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలతో మహిళలు రాజకీయా ల్లోకి రావాలనే ఆసక్తి ని కూ డా పూర్తిగా దెబ్బ తీసే విధంగా ఉన్నాయని పేర్కొ న్నారు. మహిళలపై అనుచిత వ్యాఖ్య లు చేసే వ్యక్తులపై ప్రభు త్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని పోలీసుఉన్నతా ధికారులను ప్రత్యేకంగా కోరారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

## చోరికి గురైయిన ఏటీఎం కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ జగదీష్

బుక్కరాయసముద్రం జూన్ 17 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో చోరికి గురైయిన ఎస్‌బిఐ ఏటీం కేంద్రాన్ని బుదవారం జిల్లా ఎస్పీపీ జగదీష్ తన సిబ్బందితో కలసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.డాగ్ స్కాడ్ ద్వారా తనిఖిలు నిర్వహించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లడుతూ ఏటీఎం మిషన్ దొంగతనం పై దర్యాప్తు వేగవంతం చేస్తున్నాం వారిని త్వారలోనే పట్టుకోవడానికి 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు.గతంలో కూడ దర్మవరం, గుంతకల్లు లోకూడ ఏటీఎంల్లో చొరిగింది వాటిని కూడ చేదించి చోరి ముఠాను కట్టడి చేస్తామన్నారు.ఆయన వెంట బుక్కరాయసముద్రం సిఐ సుబ్బరాయుడు,ఎస్ఐ రాంప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.


ఏటీఎం చోరిపై వివరాలను అడిగి తెలుసుకుంటు న్న జిల్లా ఎస్పీ జగదీష్

## విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించండి

### మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టండి - కొత్తచెరువు గాంధీ నగర్ ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన కడప ఆర్జెడి శామ్యూల్

కొత్తచెరువు జూన్ 17 ప్రభాతవార్త.

పాఠశాల విద్య కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఏ శ్యామిల్ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం ను అందించాలని ఏజెన్సీ వారికి ఆయన చూసించారు బుధవారం కొత్తచెరువు మండల కేంద్రంలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులు హాజరు పాఠశాల పరి శుభ్రత తదితర వివరాలు పాఠశాల హెచ్ఎం అడిగి తెలుసుకున్నారు బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి విద్యార్థులు హాజరు శాతం పెంచాలి డ్రాప్ అవుట్ లేని సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు పిల్లలందరికీ టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం యొక్క నాణ్యతను రుచిని పరిశీలించారు ప్రతిరోజు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెడుతున్నారా అని విద్యార్థులు ను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆర్జెడి శామ్యూల్ డీఈవో జీ కృష్ణప్ప ఎంఈఓ లు జయచంద్ర సోమశేఖర్ నాయుడు ప్రధానోపాధ్యాయులు తో కలసి మధ్యాహ్న భోజనం చేశారు ఈరోజు వంటకు ఉపయోగించిన ఆహార పదార్థాల బియ్యం కందిపప్పు కూరగాయలు ఎంత శాతం ఉపయోగిస్తున్నార ని అడిగి తెలుసుకున్నారు ప్రతిరోజు ఇలాంటి ఆహారాన్ని విద్యార్థుల కు అందించాలని మిడ్ డే మీల్స్ ఏజెన్సీకి సూచించారు మధ్యాహ్నం భోజనం బాగుందని ఏజెన్సీ వారిని ప్రశంసించారు.


భోజనం యొక్క నాణ్యతను పరిశీలిస్తున్న ఆర్జెడి శామ్యూల్

## ఉరవకొండలో అధికమవుతున్న నాశిరకం చికెన్, మటన్ విక్రయాలు..!

### - వినియోగదారుల పిర్యాదులతో తూతూమంత్రంగా కొనసాగుతున్న తనిఖీలు - పట్టుబడినా వందల రూపాయల ఫైన్లువేసి వదిలేస్తుండటంపై విమర్శలు - దాదాపు పదేళ్లు గడిచిపోతున్నా భర్తీకు నోచుకోని శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టు - తమకేమీ పట్టదన్నట్టు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న పశు వైద్యులు, సిబ్బంది

ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త

ఉరవకొండలో నాశిరకం చికెన్, మటన్ విక్రయాలు ఇటీవలి కాలంలో అధికమవుతున్నాయి. కొందరు వ్యాపారులు కుక్కల దాడిలో గాయపడిన గొర్రె మాంసంను, పురుగులు పడిన చికెన్‌ను, ఒకటి రెండు రోజులు నిల్వ ఉంచిన మటన్‌ను విక్రయించిన ఘటనలు ఒకొ క్కటిగా వెలుగు చూస్తున్నాయి. దొరికిన వాడు దొంగ..దొరకని వాడు దొర అన్న చందంగా ఇక్కడ పరిస్థితులు తయారయ్యాయి. డబ్బు సంపాదనే ధ్యేయంగా కొందరు వ్యాపారులు వినియోగ దారులను మోసం చేస్తూ పోతున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారు. వివరాల్లోకి వెళితే...ఇటీవలి కాలంలో ఒక క్రమ పద్ధతి లేకుండా చికెన్, మటన్ విక్రయాలకు మేజర్ గ్రామ పంచాయతీ అధికారులు సైసెన్సు లు ఇస్తూ పోతుండటంతో విచ్చలవిడితనం అధికమవుతోంది. నాశిరకం చికెన్, మటన్ విక్రయాల గుర్చి వియోగదా రులు పిర్యాదు చేసిన సమయంలో మాత్రమే తనిఖీల పేరుతో హంగా మాచేసి వందల రూపాయలు అపరాధ రుసం వసూళుచేసి చేతులు దులుపుకోవడం ఇక్కడ పరిపాటిగా మారింది. 40వేలకు పైగా జనాభా కల్గిన మేజర్ గ్రామ పంచాయతీకు దాదాపు 10 సంవత్సరాలుగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టు భర్తీకు నోచుకోకపోవడంతో ఇష్టారాజ్యం కొనసాగుతోంది. మటన్, చికెన్ మార్కెట్లలో ఎలాంటి గొ ర్రెలు, మేకలు, పొట్టేళ్లు, కోళ్లను కోసి మాంసాన్ని వి క్రయిస్తున్నారో పర్యవేక్షణ కరువవ్వడం, తమకేమీ పట్టదన్నట్టు ఫుడ్ సేఫ్టీ అధికారులు, పశు వైద్యులు, సిబ్బంది వ్యవహారిస్తుండటంపై ప్రజలు మండి పడుతున్నారు. చికెన్, మటన్ ధరలు రోజు రోజుకీ పెరిగిపో యి చుక్కల నంటున్నాయని కనీసం వారానికి ఒక్కరోజైనా నాన్‌వెజ్ భోజనం తిందామని మార్కెట్‌కు వెళ్లి చికెన్, మటన్ కొంటే అదికూడా నాశిరకంగా ఉంటోందని తత్ఫలితంగా రోగాల బారిన పడాల్సి వస్తోందని వినియోగదా రులు వాపోతున్నారు. ఇప్పటికే అనేక మంది వ్యాపారులు తూకాల్లో మోసాలకు పాల్పతున్నారని దానికి తోడు నాసిరకం మటన్, చికెన్ విక్రయిస్తూ కొందరు వ్యాపారులు దోచుకొంటున్నారని మండిపడుతున్నారు. చనిపోయిన, రోగాలు బారిన పడిన కోళ్లు, గొర్రెలను కోసి యధేచ్ఛగా వాటి మాం సాన్ని వినియోగ దారులకు అంటగడుతున్నా కఠిన చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాల్సి న శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారి స్తున్నారని వినియోగదారులు వాపోతు న్నారు. వ్యాపారులతో కొందరు అధికారులు లబ్ధిపొందుతున్నారని అందుకే ఇక్కడ పరిస్థితి ఇలా ఉందని అనేక అరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్కడైనా నాశిరకం చికెన్, మటన్ విక్రయా లను గుర్తిస్తే మరోకమారు అలాంటివి జరుగకుండా కఠిన చర్యలు చేపట్టడం మాని కేవలం వందల రూపా యలు అపరాధ రుసం కట్టించుకొని వదిలేస్తుం డటం కొందరు వ్యాపారులకు ఊతమిచ్చినట్లు అవుతోందని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులైనా స్పందించాలని వినియోగదారులు కోరుతున్నారు.

**కొన్ని రెస్టారెంట్లు, మాంసాహార భోజనశాలల్లోనూ ఇదే పరిస్థితి :** కాగా ఉరవకొండలోని కొన్ని రెస్టారెంట్లు, మంసాహార హోటళ్లలోనూ నాశిరకం మాంసాహార భోజనాలు విక్రయిస్తున్నట్లు వినియోగదారులు వాపోతున్నారు. ఫ్రిజ్జుల్లో రోజుల తరబడి నిల్వ ఉంచిన మటన్, చికెన్‌ను వినియోగించి వాటితో భోజనాలు వండి వడ్డిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిలువ మాంసాహారాన్ని వినియోగదారులు గుర్తించకుండా వివిధ రకాల మసాలాలు, టేస్టింగ్ సాల్ట్‌లు వినియోగిస్తున్నారని తెలుస్తోంది.


ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం

## ఎమ్మెల్యే అమిలినేని చొరవతో ముస్లిం స్మశానవాటికకు స్థలం

### - స్థలం కొనుగోలుకు రూ.1.50 లక్షల విరాళం అందజేసిన ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం, జూన్ 17 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండలం మోక్తికాపురం గ్రామ ముస్లిం సమాజానికి ఎన్నో ఏళ్లుగా ఉన్న స్మశానవాటిక సమస్యకు పరిష్కారం లభించింది. రెండు దశాబ్దాలకు పైగా గ్రామంలోని ముస్లిం కుటుంబాలు స్మశానవాటిక లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. గ్రామంలో సుమారు 150 ముస్లిం కుటుంబాలు నివసిస్తుండటంతో వారికి శాశ్వత స్మశానవాటిక ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో గ్రామ సమీపంలోని రైతుతో చర్చించి సుమారు ఐదు ఎకరాల స్థలాన్ని స్మశానవాటిక కోసం అందుబాటులోకి తీసుకువచ్చారు. స్థలం కొనుగోలు ప్రక్రియకు సహాయంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తన స్వంత నిధుల నుంచి రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బుధవారం గ్రామ ముస్లిం పెద్దలు, స్థానిక టీడీపీ నాయకుల సమక్షంలో ఈ ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఉన్న తమ సమస్యను గుర్తించి పరిష్కారానికి ముందుకొచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించడం ఆయన సేవాభావానికి నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, గ్రామ నాయకులు, టీడీపీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

## టిడిపి నాయకుడి చేతిలో ఎనిమిరేషన్ పత్రాలు - అధికారుల నిర్లక్ష్యంపై వైసిపి నేతల

శింగనమల, జూన్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో టిడిపి నాయకుడు, ఇంటింటికీ వెళ్లి బిఎల్ఓలు, బిఎల్ఏలు అందించాల్సిన ఎనిమిరేషన్ ఫారాలు, సచివాలయానికి ప్రజలను పిలిపించుకుని టిడిపి నాయకుడు పంపిణీ చేస్తున్నాడని, వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ యూత్ నాయకుడు డా.రిత్విక్ పేర్కొన్నాడు. సర్ కార్యక్రమం నిర్వహణలో ఎన్నికల నిబంధనల్లో పారదర్శ కత, నిష్పక్షపాత ధోరణిని అధికారులు పాటించడం లేదని, అధికార పార్టీకి చెందిన వ్యక్తికి అనుకూలంగా గ్రామ సచివాలయంలో జరుగుతున్న వ్యవహారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అధికారులు కూర్చోవాల్సి న స్థానంలో టిడిపి నాయకుడు కూరో చ్చవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఇటువంటి చర్యల వల్ల అనేక సందేహాలు ఏర్పడుతున్నాయని, ముఖ్యంగా వైఎస్ఆర్‌సిపికి చెందిన బిఎల్ఏలకు కనీసం సమాచారం అందించకుండా కేవలం కూటమి పార్టీ కార్యకర్తలతో మాత్రమే ఈ ప్రక్రియ నిర్వహించడం దురదృష్టకరమన్నారు. ఇది ప్రజా స్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. సచివాలయ ఉద్యోగుల వైఖరిని నిరసిస్తూ తహశీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అందించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అవసరమైతే ఈ వ్యవహారంపై కేంద్ర ఎన్నికల దృష్టికి వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర రైతు విభాగం నాయకుడు బొమ్మన శ్రీరామిరెడ్డి, మండల కన్వీనర్ ఆలమూరు పంరదామ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జడ్పిటిసి నీలం భాస్కర్, బిఎల్ఏలు మునికుమార్, అబ్దుల్లా, బెస్త గోపాల్, జగన్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు పెద్ద ఎ త్తున పాల్గొన్నారు.


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న వైఎస్ఆర్ సిపి శ్రేణులు


తహశీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

## ఉనికి కోసమే వైసీపీ నిరసనలు : ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం క్రైమ్ జూన్ 17 ప్రభాతవార్త

ఉనికి కోసమే వైసీపీ నాయకులు నిరసనలు చేస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు అన్నారు. 3వ బుధవారం సందర్భంగా అర్బన్ టీడీపీ కార్యాలయ ంలో పార్టీ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి శ్రీధర్ చౌదరితో పాటు రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్లు, క్లస్టర్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు. ఈనెల 19న నిర్వహించబోయే జిల్లా స్థాయి సమావేశం, గత రెండు బుధవారాల్లో జరిగిన సమావేశాల్లోని అంశాల గురించి చర్చించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాటాడుతూ పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం పార్టీ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మొదటి బుధవారం యూనిట్, రెండవ బుధవారం క్లస్టర్ ఇన్‌ఛార్జిల సమావేశం నిర్వహించినట్టు తెలిపారు.

3వ బుధవారం రోజు జరిగిన రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే అంశం గురించి చర్చించామన్నారు. ఈనెల 25 నుంచి ఆగష్టు 10వ వరకు 45రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేస్తున్నట్టు చెప్పారు. రెండేళ్లలో 25లక్షల కోట్ల పెట్టు బడులు, 20లక్షల ఉద్యోగాలు వచ్చాయని.. పుట్ట పర్తిలో యుద్ధవి మానా లు తయారు చేసే పరిశ్రమ వచ్చిందన్నారు. లక్ష కోట్లతో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారని ఇది జిల్లాకే గర్వకారణం అన్నారు. ఈనెల 19న రెండేళ్ల పాలనలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహి స్తున్నామని.. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్, జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి 10వేల మంది తరలి రానున్నట్టు తెలిపారు. మరోవైపు జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లా డుతూ పార్టీలో ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూ చించారు. గతంలో పని చేశా మన్నా రు. ఇప్పుడు చేయమంటే కుదరదని.. ఎవరైతే కష్టప డుతారో వారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. వైసీపీ నాయకులు తమ ఉనికి కోసమే నిరసనలు చేస్తున్నారన్నారు. టీడీపీలో కొందరు కార్యకర్తల మానసిక పరిస్థి తిని తమకు అవకాశం మార్చుకుంటూ మాపై ఉసిగొలు తున్నార న్నారు. ఇలాంటి నీచ సంస్కృతి వైసీపీకి మాత్రమే ఉందన్నారు. గత ఐదేళ్లు మనం పడిన కష్టాన్ని ఎవరూ మర్చిపోవద్దని సూచి ంచారు. ఈనెల 19న జరిగే జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని నాగరాజు పార్టీ శ్రేణుల కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, సంగా తేజస్విని, ఉమర్ ముక్తియార్, సిమెంట్ పోలన్న, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, చల్లా లక్ష్మీప్రసాద్, కడియాల కొండన్న, పోతుల లక్ష్మీనరసింహులు, పార్లమెంట్ కమిటీ సభ్యులు కృష్ణకుమార్, దబ్బర కుమారస్వామి నాయుడు, కంతాదేవి, భూలక్ష్మీ, క్లస్టర్ ఇంచార్జ్‌లు సరిపూటి రమణ, డిష్ నాగరాజు, గోపాల్ గౌడ్, దళవాయు రమాదేవి, వన్నురప్ప, చేపల హరి, రాజారావు, పొట్లూరి కేశవ నాయుడు, సాకే లక్ష్మీనరసింహ, కృష్ణం రఘు, కాయ గూరల శ్రీధర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షదుల్లా, ఓల్డ్ టౌన్ శివాలయం కమిటీ చైర్మన్ పాలాది పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి రెండేళ్ల పాలనపై ప్రజల్లో హర్షం

### - ఉనికి కోసం వైసీపీ నిరసనలు - అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం అర్బన్‌లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే, వైసీపీ నాయకులు తమ ఉనికి కోసం మాత్రమే నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తెలిపారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధ్యక్షతన మూడవ బుధవారం సందర్భంగా పార్టీ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, కార్పొరేషన్, డైరెక్టర్లు, ఆలయ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

ఈ నెల 19న నిర్వహించనున్న జిల్లా స్థాయి సమావే శం, గత రెండు బుధవారాల్లో జరిగిన సమావేశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ నెల 25 నుంచి ఆగస్టు 10 వరకు 45 రోజుల పాటు ప్రజా సంక్షేమం, అభివృద్ధి అంశాలపై వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 19న జరిగే జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి టీజీ భరత్, జిల్లా మంత్రి పయ్యా వుల కేశవ్ పాల్గొననున్నట్లు తెలిపారు. భారీ స్థాయిలో పార్టీ శ్రేణులు తరలి రావాలని పిలుపు నిచ్చారు. పార్టీలో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయా లని సూచించారు. కష్టపడిన వారికే పార్టీలో ప్రాధాన్యత ఉంటుం దని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో ఎదుర్కొన్న కష్టాలను కార్యకర్తలు మరవొద్దని, వైసీపీ నాయకులు తమ రాజకీయ ఉనికి కోసం చేస్తున్న నిరసనలను ప్రజలు నమ్మరని అన్నారు. ఈ నెల 19న జరగనున్న జిల్లా స్థాయి సమావేశాన్ని విజయ వంతం చేయాలని పార్టీ శ్రేణులకు పూల నాగరాజు పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే టిడిపి నేతలు

## హోల్‌సేల్ బియ్యం షాపులో అగ్నిప్రమాదం

అనంతపురం జూన్ 17 ప్రభాతవార్త

బుధవారం స్థానిక వేణుగోపాల్ నగర్‌లో ఉన్న సహారా ట్రేడర్స్ హోల్‌సేల్ బియ్యం షాపులో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సహారా ట్రేడర్స్ నిర్వాహకులు పి.మహబూబ్‌బాషా, డి.సారంబిలు ఈ బియ్యం షాపును నిర్వహిస్తున్నారు. బుధవారం తెల్లువారుజామున షాపులో అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో ఫైర్ సిబ్బంది సమాచారం అందుకొని మంటలను అదుపుచేశారు.ఇందులో దాదాపు 25 లక్షలు విలువచేసే బియ్యం కాలిపోయి నష్టం వాటిల్లిందని నిర్వాహకులు తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.


మంటలను అదుపులోకి తీసుకు వస్తున్న ఫైర్ సిబ్బంది

## లక్ష్యాలను పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ జూన్ 17 ప్రభాతవార్త

డిఆర్డీఏ, మెప్మా శాఖల పరిధిలో కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిఆర్డీఏ, మెప్మా శాఖలపై ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఎంఎఫ్ఎంఈ రుణాలు గ్రౌండ్ అయ్యేలా చూసుకోవాలన్నారు.

పిఎంఎఫ్ఎంఈ యూనిట్ కోసం డిపిఆర్ నాణ్యతగా ఉండాలని, మండలానికి 5 యూనిట్లు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. డిఆర్డీఏ, మెప్మా పరిధిలో రుణాల మంజూరు లక్ష్యాలను చేరుకోవాల న్నారు. బ్యాంకు లింకేజ్ నుంచి మునగ యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. మార్కెట్లో ముందుకు వెళ్లే ఉత్పత్తులను అభివృద్ధి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎఫ్.పి.ఓలు, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్స్ సర్వే, కస్టమ్ హైరింగ్ సెంటర్స్, మాష్రూమ్స్ ట్రైనింగ్, మన డబ్బులు మన లెక్కలు, తదితర అంశాల గురించి సమీక్ష నిర్వహించారు. స్త్రీనిధి పారామీటర్స్ కు సంబంధించి ఏపీఎంలతో రోజు సమీక్ష చేయాలని సూచించారు. అలాగే మెప్మా పరిధిలో మైక్రో క్రెడిట్ ప్లాన్, బ్యాంకు లింకేజీ, పీఎం స్వానిధి, తదితర పథకాల కింద కేటాయించిన లక్ష్యాలను పూర్తిగా చేరుకోవా లన్నారు. అనంతరం డిపిఎంలకు జిల్లా కలెక్టర్ లాప్టాప్ లను పంపిణీ చేశారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డీఏ పిడి శైలజ, ఏపిడి రాధారాణి, డిపిఎం గంగాధర్, మెప్మా టెక్నికల్ ఎక్స్పర్ట్ భవాని, లైవ్లీవుడ్ టెక్నికల్ ఎక్స్పర్ట్ వాసుదేవరెడ్డి, వెంకటేష్, డిపిఎంలు సత్యనారాయణ, రవీంద్రబాబు, రాజ్యలక్ష్మి, ఏపిఎంలు, తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

## భారతదేశానికి సహజ వ్యవసాయ నమూనాగా అనంతపురం నిలవగలదు

**( మొదటి పేజీ తరువాయి )** తమ వ్యవసాయ విధానాలను మార్చుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. మేము ప్రస్తుతం జిల్లాలోని 12 గ్రామాల్లో వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులను అమలు చేస్తున్నాం. రైతులు కూడా ఈ విధానాలను స్వీకరించాలని కోరుకుంటున్నాం అన్నారు. అటవీ శాఖ సంరక్షకురాలు ఆర్.యశోదాబాయి మాట్లాడుతూ.. రైతులు సాధ్యమైనంత ఎక్కువగా చెట్లు నాటాలని పిలుపునిచ్చారు. జూలై 1 నుంచి నాటేందుకు అటవీ శాఖ 10 లక్షల మొక్కలను సిద్ధం చేసినట్లు వివరించారు. సహజ వ్యవసాయానికి చెట్లు ఎంతో అవసరం. వేప, కానుగ వంటి చెట్లు లేకుండా జీవ ఎరువులు, జీవ పురుగుమందులు తయారు చేయడం సాధ్యం కాదు. అందువల్ల రైతులు తప్పనిసరిగా చెట్ల పెంపకంపై దృష్టి పెట్టాలి అని ఆమె సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, అటవీ శాఖ సంరక్షకురాలు కలిసి ఎఫ్-ఈసి ఏర్పాటు చేసిన పంటల విధానాల ప్రదర్శన, వ్యవసాయ నమూనాల స్టాళ్లను సందర్శించారు. రైతులు, అతిథులు వాటిని ఆసక్తిగా వీక్షించారు. కుందుర్పి మండలం తమ్మయ్యదొడ్డికి చెందిన చంద్రశేఖర్, కళ్యాణదుర్గం మండలం ఉప్పొంక గ్రామానికి చెందిన ముక్కన్న రైతులతో మమేకమయ్యేలా ప్రసంగించారు. మాయదార్లపల్లికి చెందిన నాగభూషణం తమ గ్రామంలో అమలైన వాటర్‌షెడ్ కార్యక్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫారెస్ట్రీ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ గురు ప్రభాకర్, జిల్లా వ్యవసా యాధికారి ఎన్.సాలు రెడ్డి, జిల్లా ఉద్యానశాఖాధికారి ఉమాదేవి, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.రఘునాథ రెడ్డి, వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త విజయశంకర్ బాబు, నాబార్డ్ డీడీఎం కె.అనూరాధ, రైఎస్ఎస్ సీటీవో లక్ష్మినాయక్, రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం మిల్లెట్స్ శాస్త్రవేత్త నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.


సదస్సు ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తదితరులు


సదస్సులో మాట్లాడుతున్న ఆర్ఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి

## వైసీపీలో ఉన్నప్పుడు వెన్నుపోటుకు బలయ్యాను

**( మొదటి పేజీ తరువాయి )** తీరుతానని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఒక్క టీడీపీకి మాత్రమే ఉందన్నారు. ప్రతి ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. తోక జాడిస్తే అతఃపాతాళానికి తొక్కుతానని హెచ్చరించారు. పార్టీ ఆదేశాల మేరకు జూన్ నెలాఖరు నుండి జూలై నెలాఖరు వరకు వారానికి నాలుగు సార్లు ప్రతి గడపకు తిరుగుతానన్నారు. అంతకుముందు బీరప్ప సర్కిల్‌లోని కనకదాసు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని మండపానికి చేరుకున్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, రాష్ట్ర నాయకురాలు డాక్టర్ పత్తి హిమబిందు, జెడ్‌పిటిసి కదిరప్ప, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ మెంబర్ బిఎస్ కృష్ణారెడ్డి, న్యాయవాది హేమాద్రి, బిజెపి నాయకులు బండారు కృష్ణమూర్తి, కొలిమి రామాంజనేయులు, నాగసముద్రం శ్రీదేవి, జనసేన పార్టీ నాయకులు వాసగిరి మణికంఠ, బండి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే